నీ మొదటి విజయం తరువాత
అలక్ష్యం ప్రదర్శించవద్దు.
ఎందుకంటే నీ రెండవ
ప్రయత్నంలో కనుక నువ్వు
ఓడిపోతే,
నీ మొదటి గెలుపు అదృష్టం
కొద్దీ వచ్చింది
అని చెప్పడానికి చాల మంది
ఎదురుచూస్తూ ఉంటారు.
- A.P.J. అబ్దుల్ కలాం



ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
email : lakshyam2013@gmail.com
ఎడిటర్ ఇన్ చీఫ్ - మధుసూదనరావు చల్లా



మిత్రులందరికి
శుభోదయం!!
లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని,
లక్ష్య సాధనలో సైతం చూపించాలి,
విజయ రహస్యమంతా అదే.
-స్వామీ వివేకానందుడు

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి : 12 సంచిక : 179 మంగళవారం 05-08-2025 పేజీలు : 8 వెల :3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు
# పాలనలో ప్రాధాన్యత



- నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికలు
- ప్రతీ విభాగానికి ఓ ఇండికేటర్ ఉంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలం
- నీతి ఆయోగ్ తరహాలో ప్రణాళికా విభాగం డ్రైవ్ చేయాలి
- ఆగస్టు 15 నుంచి ఆన్ లైన్లో 700 ప్రభుత్వ సేవలు
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి.

పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి." అని సీఎం సూచించారు.

**ఉత్పత్తులకు విలువ జోడింపే కీలకం**

"వివిధ రంగాల్లో రోజువారీగా మారే పరిణామా లకు.. మార్పులకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న

మిగితా 2లో



## హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్



2

## రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత

- స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కోసం సీఎం చంద్రబాబు అవగాహన కల్పిస్తున్నారు
- ఏడాది డిసెంబర్ నెలాఖరుకు ఏపీ ని లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తాం
- గత ప్రభుత్వం సింగపూర్‌కు సీఐడి అధికారులను పంపి కేసులు పెట్టించారు
- గత ప్రభుత్వం ఒప్పందాలు రద్దు చేయడమే కాకుండా....సీఐడీ అధికారులను విచారణకు పంపించింది.
- జగన్ ప్రభుత్వంలో దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరణకు సీఎం సింగపూర్ ప్రభుత్వంతో మాట్లాడారు.
- అమరావతి నిర్మాణంలో టెక్నికల్ సపోర్ట్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకొచ్చింది.
- మీడియా సమావేశంలో రాష్ట్ర పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ




2



2లో

## సెప్టెంబర్ 1 నుంచి
# కొత్త బార్ పాలసీ

- మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా కొత్త బార్ పాలసీ
- మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు... ప్రజల ఆరోగ్యం ముఖ్యం
- ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం అమ్మకాలతో నష్టం తగ్గించవచ్చు
- మద్యం కారణంగా పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాలి
- బార్లలో కూడా గీత వర్గాలకు 10 శాతం షాపులు: సిఎం చంద్రబాబు

## ఈ నెల 15 నుంచి మహిళలకు
# ఉచిత బస్సు ప్రయాణం

- రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి
- పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ లో ప్రయాణించేందుకు అవకాశం
- ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను మాత్రమే చూపించాల్సి ఉంటుంది
- రేపటి జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ పథకానికి ఆమోదముద్ర
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి వెల్లడి




**అమరావతి, ఆగస్టు 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ నెల 15 న తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటు వంటి లోటుపాట్లు, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడం జరిగిందన్నారు. వారి ఆదేశాల మేరకు ఇటువంటి పథకాన్ని ఇప్పటికే అమలు చేస్తున్న కర్ణాటక, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. బుధవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లబించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో సమర్థ వంతంగా అమలు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగరిదన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు,

మిగతా 2లో

## జైళ్లశాఖపై హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష



2లో

- ఖైదీల సంక్షేమం, జైళ్ల ఆధునీకరణ దిశగా కీలక నిర్ణయాలు

## జారండ్ మాజీ సీఎం శిబు సోరెన్ కన్నుమూత



**(న్యూఢిల్లీ/రాంచీ) :** జారండ్ మాజీ ముఖ్య మంత్రి, జారండ్ ముక్తి మోర్చా (జేఎంఎమ్) వ్యవస్థాపకుడు శిబు సోరెన్ (81) కన్నుమూ శారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఢిల్లీ గంగారాం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు.

**అనారోగ్యంతో బాధపడుతూ...!**

శిబు సోరెన్ కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలు మరియు ఇతర వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో

మిగితా 2లో

## పి. జి. వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్ ఖరారు

- 7 క్లినికల్ సబ్జెక్టుల్లో 15%, నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30% రిజర్వేషన్
- స్పెషలిస్టుల అవసరాలు, పి హెచ్ సీ వైద్యుల ఆకాంక్షల ఆధారంగా నిర్ణయం



**అమరావతి, ఆగస్టు 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్ మరియు నాన్

మిగితా 2లో

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 05 ఆగష్టు 2025

# రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత





**విజయవాడ, ఆగస్టు 4 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఈ ఏడాది చివరకల్లా రాష్ట్రాన్ని లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్ధాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐ ఈ సి , కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు.

ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలి. స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు,ప్రజలంతా కలిసి పనిచేయాలి. ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి సహకారం కావాలి. కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో అమలుచేసేలా చర్యలు చేపట్టాలి, రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉంది. అవార్డులు సొందిన మున్సిపాల్టీల అధికారులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిందన్నారు మంత్రి నారాయణ. ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు. మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్ధాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లతో పాటు కొత్తగా కడప, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ ప్లాంట్ లన్ని అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్ యార్డ్ రహితంగా మారుతు ఒదన్నారు. అలాగే ద్రవ వ్యర్ధాల నిర్వహణ కోసం సీవరేజి ట్రీట్ మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.. నారాయణ**

2014-19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామని, గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు. దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్న మంత్రి తిరిగి ఆ సంబంధాలు పునరుద్ధరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు. సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారని అన్నారు. సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు...తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.

# పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

మార్పుల మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. మన ఉత్పత్తులకు విలువ జోడింపు అనేదే కీలకం. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధానమైన అంశం.

జీఎస్డీపీ వృద్ధి అయితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలం. వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కార్యాచరణ చేయాలి." అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉద్యాన పంటల ద్వారా రూ.1,26,098 కోట్ల రూపాయల జీవీఏ వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమ ద్వారా రూ.1.12 లక్షల కోట్ల మేర జీవీఓ జోడించినట్టు అధికారులు వెల్లడించారు.

**రాష్ట్రంలో మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం**

ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. "అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. బెటర్ సొసైటీ, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ తీసుకువచ్చేలా ప్రభుత్వ శాఖలు పని చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఎలా నిర్దేశిస్తున్నారో పరిశీలించండి.

ప్రతీ రంగంలోనూ ఏపీ ముఖ్య భూమిక పోషించాలి. గ్రామస్థాయి నుంచి కుటుంబం వారీగా పర్యవేక్షణ జరగాలి. లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇచ్చే నిధులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించండి.

ప్రతీ కుటుంబం తాలూకు ఆర్ధిక, ప్రజారోగ్య వివరాలు నమోదు కావాలి. ఫారెస్టు గ్రీన్ కవర్, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం ఇలా అన్ని అంశాలను ఆయా శాఖలు నమోదు చేయాలి. కేవలం ఆదాయం, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కావొద్దు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రతీ విభాగానికీ ఓ ఇండికేటర్**

"వివిధ రంగాల్లో ఫలితాలను సాధించేందుకు ఏ ప్రమాణాల్ని నిర్దేశించుకున్నారనేది కూడా కీలకం. ప్రస్తుతం అవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం... వివిధ ప్రభుత్వ శాఖలు కూడా ఇదే స్థాయిలో ప్రమాణాలు నిర్దేశించుకుని ఇండికేటర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర ఇలా అన్ని విభాగాలూ ఇండికేటర్లను నిర్దేశించుకోవటం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాల్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాణాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి. కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది.

బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్ధ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జైళ్లశాఖపై హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష

**అమరావతి, ఆగస్ట్ 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జైళ్లశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల, మౌలిక వసతుల కల్పన, పోస్టుల భర్తీ తదితర అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. రాష్ట్ర హోం మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే జైళ్లశాఖలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 122 జైళ్లకు అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు.

**జైళ్లశాఖలో పోస్టుల భర్తీ**

జైళ్లశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెలతామన్నారు.ఇప్పటికే ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్లు నియమితులైనట్లు,మరో వ్యక్తిని నియమించే ప్రక్రియ కొనసాగుతోందని,2025 జాబ్ కేలండర్‌లో మరొక పోస్టు భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జైళ్ల ఆధునీకరణ – నిర్మాణ, మరమ్మతులు

ప్రభుత్వం రూ.8 కోట్లతో వివిధ నిర్మాణాలు చేపట్టింది :

కడప సెంట్రల్ జైల్లో ఫ్యాక్టరీ బ్యారక్.

విజయనగరం బోర్స్టల్ స్కూల్లో లివింగ్ బ్యారక్.

రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఒక్కో బ్లాక్‌లో 120 ఖైదీల సామర్థ్యం గల రెండు కొత్త బ్లాక్‌లు.

నెల్లూరు సిపీ పరిధిలో వార్డర్లకు 36 క్వార్టర్లు

ఇంకా రూ. 1.16 కోట్లతో అనంతపురం అగ్రికల్చర్ కాలనీలో డిప్యూటీ జైలర్ల భవనాల నిర్మాణం, కడప సెంట్రల్ జైల్లో ఎలక్ట్రికల్ పనులు చేపట్టినట్లు తెలిపారు. విస్తరణ పనులకు రూ.101 లికోట్లు అవసరం -ఇప్పటివరకు రూ.54 కోట్లు విడుదల

రాజమహేంద్రవరం, విశాఖపట్నం, రేపల్లె, కడప ప్రత్యేక మహిళల జైళ్లలో విస్తరణ పనుల కోసం రూ.101 కోట్ల అవసరం ఉండగా, ఇప్పటికే రూ.54 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. వాల్మీకిపురం కొత్త సబ్ జైల్ పూర్తికి రూ.2.10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

**జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు0 పటిష్ట నిఘా**

కోస్తాంధ్ర, గుంటూరు, కడప రేంజ్‌లలోని సెంట్రల్ జైళ్లలో మొత్తం 1740 సీసీ కెమెరాల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారుల కోసం 12 వాహనాలు, ఔట్‌లెట్ల వద్ద గస్తీ కోసం 25 టూ వీలర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పేరోల్ నిబంధనలు, క్షమాభిక్ష నియమాలపై సమీక్షలో చర్చించారు. పేరోల్ కూడా ఆన్ లైన్ చేసేదిశగా చర్చించారు. ముఖ్యంగా, ఖైదీలకు మంచి వసతులు కల్పించడం, జైళ్లను సమర్థంగా నిర్వహించడం, భద్రతా ప్రమాణాలు పెంపొందించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

**అమరావతి, ఆగస్టు 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు.

సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.







గోవా రాష్ట్ర గవర్నర్‌గా పదవిబాధ్యతలు చేపట్టిన అశోక్ గజపతిరాజు సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకున్న చిత్రాలు.

# హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం



**అమరావతి, ఆగస్టు 4 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయనచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగేలా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము జారీ చేసిన ఆదేశాల మేరకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సమక్షంలో ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జారండ్ మాజీ సీఎం శిబు సోరెన్ కన్నుమూత

బాధపడుతున్నారు. గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని సర్ గంగారాం ఆసుపత్రిలో చేరిన ఆయన పరిస్థితి విషమంగా మారింది. వైద్యుల నిరంతర చికిత్స పొందుతున్నా ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో మృతిచెందారు.

**శిబు సోరెన్ రాజకీయ ప్రస్థానం**

శిబు సోరెన్ జారండ్ రాష్ట్ర రాజకీయాల్లో అనతరమైన స్థానం సంపాదించారు.

మూడు సార్లు జారండ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు (2005, 2008, 2009).

కేంద్ర మంత్రి పదవులు కూడా నిర్వహించారు. ఆయన అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ మంత్రివర్గాల్లో సేవలందించారు.

తాను స్థాపించిన జారండ్ ముక్తి మోర్చా (JMM) పార్టీ ద్వారా ఆదివాసీ హక్కుల కోసం, జారండ్ రాష్ట్ర ఏర్పాటుకు ఎన్నో ఉద్యమాలు నడిపించారు.

జారండ్ హక్కుల కోసం శిబు పోరాటం

జారండ్ రాష్ట్రం ఏర్పాటుకు శిబు సోరెన్ ప్రధాన నాయకులలో ఒకరు. బిహార్ నుండి వేరుగా జారండ్ రాష్ట్రం ఏర్పాటుకు ఆయన ఉద్యమించారు.

ఆయన తండ్రి బ్రిటిష్ పాలనలో జమీందారుల చేతిలో హత్యకు గురైన ఘటన, శిబు జీవితంలో ఉద్యమాల ఆరంభానికి ప్రేరణగా మారింది.

ఆదివాసీ, దళిత హక్కుల కోసం పరోక్షంగా మరియు ప్రత్యక్షంగా ఉద్యమాలు నిర్వహించారు.

**కుటుంబ సభ్యులు :**

శిబు సోరెన్ కుమారుడు హేమంత్ సోరెన్ కూడా జారండ్ సీఎంగా పనిచేసి ప్రస్తుతం జేఎంఎమ్ నేతగా ఉన్నారు. తండ్రి మరణ వార్తతో జారండ్ వ్యాప్తంగా విషాదం అలుముకుంది.

నివాళులు – దేశవ్యాప్తంగా స్పందన:

శిబు సోరెన్ మరణంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రి సహా అనేక రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. జారండ్‌లో అధికారికంగా రెండు రోజుల గుండెదైనంగా గణనీయమైన సంతాప దినాలు ప్రకటించే అవకాశం ఉంది.

శిబు సోరెన్ జీవిత ప్రయాణం దేశ రాజకీయాల్లో ఆదివాసీ స్వాభిమానం, ప్రజాస్వామిక పోరాటాలకు ప్రతీకగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పి. జి. వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్ ఖరారు

-క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైద్యరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు.

**7 క్లినికల్ కోర్సుల్లో 15%రిజర్వేషన్**

2025-26 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15%రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి.

**9 నాన్ -క్లినికల్ కోర్సుల్లో 30% రిజర్వేషన్**

ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ – క్లినికల్ కోర్సులో 30% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫారెన్సిక్ మెడిసిన్, మైక్రోబయాలజీ, పాథాలజీ, సోషల్ %ఌ% ప్రివెంటివ్ మెడిసిన్.

**ప్రభుత్వ వైద్యుల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం – మంత్రి**

1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ 2028-29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వెల్లడించారు.

**మొత్తం 272 పి. జి సీట్ల లభ్యత...** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా (ప్రభుత్వ కోటా ) కింద లభించే 50% పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి. 15% రిజర్వేషన్ ప్రకారం 7 క్లినికల్ విభాగాల్లో 154 సీట్లు, 9 నాన్ -క్లినికల్ విభాగాల్లో 30% రిజర్వేషన్ మేరకు 118 సీట్లు ప్రభుత్వ వైద్యులకు అందుబాటులో ఉంటాయి. ఈ విధంగా మొత్తం 272 సీట్లను ప్రభుత్వం పీ హెచ్ సి వైద్యులకు %-%కేటాయించింది. 2024-25 విద్యా సంవత్సరంలో జరిగిన పిజి వైద్య విద్య ప్రవేశాల్లో 312 మంది ప్రభుత్వ వైద్యులు ప్రవేశాలు పొందారు.

**వైద్యుల డిమాండ్ కు అంగీకారం..** ప్రభుత్వ వైద్యుల డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. గతానికి భిన్నంగా మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయ్యేవరకు పజి కోర్సుల్లో ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలను కల్పించాలన్న డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటి వరకు.. రెండవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత ప్రభుత్వ వైద్యులకు కేటాయించిన సీట్లలో మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించేవారు. ఈ సంవత్సరం జరిగే ప్రవేశాల్లో.. మూడవ రౌండ్ కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ప్రభుత్వ పిహెచ్ సి ల్లో 3 సంవత్సరాల సర్వీసు చేసిన వైద్యులు పిజి కోర్సుల్లో రిజర్వేషన్ కోటాలో ప్రవేశాలు పొందేందుకు అర్హులు.

# ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను గుర్తింపు కార్డ్స్ గా అనుమతిస్తామని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని, వచ్చే రెండెళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్టుగా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామన్నారు.

# ఐసిడియస్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




**మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్) :** ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా నగర పరిధిలోని టిప్పర్ల బజార్ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణులు,బాలింతలకు తల్లిపాల అవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా మంగళగిరి ఐ సి డి యస్ ప్రాజెక్టు సిడిపిఓ సరిత, సూపర్వైజర్ రత్నకుమారి హాజరయ్యారు. తల్లిపాల ఆవశ్యకతను తెలియజేస్తూ నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సి డి యస్ సిడిపిఓ సరిత మాట్లాడుతూ మంగళగిరి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో ఆగస్టు 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతను తెలియజేసే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మంగళగిరి సెక్టార్ 2 అంగన్వాడీ సిబ్బంది, గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్) :** గుంటూరు నగరంలో ఈ నెల 17 ,18 తేదీలలో జరగనున్న సిపిఐ గుంటూరు జిల్లా 26వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పిలుపునిచ్చారు. జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడప్రతులను సిపిఐ నాయకులు ఆవిష్కరించారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాసభల్లో పార్టీ పురోగతి, కార్మిక కర్షక ఉద్యోగ రంగ సంస్థలపై చర్చించుకున్నట్లు ఆయన తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, దేశ సంపదని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవర ప్రభాకర్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై ప్రజలకు అధిక భారం పడుతుందని దానివలన సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈనెల 17,18 తేదీలలో జరిగే సిపిఐ గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, కొత్తపేట సిపిఐ శాఖ సభ్యులు ఎస్కే సుభాని, బాపనపల్లి వెంకటేశ్వరరావు, బేగ్, నందం చిన్న, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు భూమి పూజ చేసిన సర్పంచ్ పుష్పలత



**(లక్ష్యం ప్రతినిధి కారంపూడి) :** కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల సర్పంచ్ పుష్పలత( శివరావు) సోమవారం రూ. 15లక్షల హిందూ స్మశానవాటిక నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందువుల స్మశానవాటిక సరిగా లేకపోవడంతో.. కర్మ, కాండాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం గమనించి.. రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి. పుల్లయ్య ద్వారా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి దృష్టికి తీసుకెళ్లాము. దీంతో మాచర్ల శాసనసభ్యులు స్పందించి రూ. 15లక్షల నిధులను వెంటనే కేటాయించారు. స్మశానవాటిక నిర్మాణం పనులను ఇప్పటినుండి చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. దీంతో ఒప్పిచర్ల గ్రామ ప్రజలు శాసనసభ్యులకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు, కార్యకర్తలు పాలుగోన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



**మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్) :** మంగళగిరి పట్టణంలోని కొత్తపేటలో డ్రైనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం అడిషనల్ కమిషనర్ శకుంతలకు వినతి పత్రాన్ని సిపిఐ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేటలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగ్గా లేనందువలన రోడ్లపైకి నీరు చేరడం వల్ల ఇబ్బందికరంగా మారిందని వారు అన్నారు. డ్రైనేజ్ కాలవల్లో చెత్తాచెదారం చేరడం వలన నీరు పారుదల లేక రోడ్లపైకి నీరు వస్తుందని వారు తెలిపారు. డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వారు అడిషనల్ కమిషనర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి తెలియజేశారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు,బాపనపల్లి వెంకటేశ్వరరావు, వల్లభాపురం నాగేశ్వరరావు, ఎస్కే సుభాని తదితరులు అందజేశారు.

# అర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ - వివిధ సమస్యలపై 304 వినతులు సమర్పించిన ప్రజలు**







**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 04 :** ప్రజల నుంచి వచ్చే వినతుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నాణ్యమైన రీతిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో సంబంధిత అధికారి లేదా సిబ్బంది తప్పని సరిగా ఫోన్ ద్వారా సంప్రదించాలని, సమస్య పూర్వాపరాలను తెలుసుకొని సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని సూచించారు. రీ ఓపెన్ అవుతున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తగిన విధంగా ఎండార్స్మెంట్ వేసి ఇవ్వాలని చెప్పారు. ఆశాజనక ఫలితాలు రాని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జేసీ మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్ లతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యలపై 304 వినతులు అందజేశారు. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 80, జీవీఎంసీ 66, పోలీస్ శాఖవి 22 ఉండగా, మరొక 136 ఇతర అంశాలకు చెందినవి ఉన్నాయి. దీనిలో భాగంగా కలెక్టర్ గత వారం జరిగిన పీజీఆర్ఎస్ పై సమీక్ష చేశారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. ఎన్నింటికి పరిష్కారం తీసుకున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ మరింత మెరుగుపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా నిర్దేశించారు. క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట కదంతొక్కిన జర్నలిస్టులు

**- ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్‌ల ఫెడరేషన్ డిమాండ్స్ డేకు అనూహ్య స్పందన - 14 డిమాండ్స్‌తో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ**




**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4 :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖపట్నం జిల్లా ఫెడరేషన్ యూనిట్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్,ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు సోమవారం కలెక్టరేట్ ఎదుట డిమాండ్ల సాధనకై నినాదాలు చేస్తూ కదం తొక్కారు. 14 డిమాండ్లపై జర్నలిస్టులు నినాదాలు చేశారు,, శాంతి యుత నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వం ఆమోదించాలని కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్లు,బీమా సదుపాయం,పింఛన్లు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ సమస్యలు గుర్తించి జర్నలిస్టు ల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అలా కాని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు..ఇప్పటికే రాష్ట్ర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలను విశాఖపట్నంలో వివరించామని శ్రీనుబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏసీ. బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించాలని,ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, సమాచార శాఖ అన్ని విధాలా జర్నలిస్టులకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పింఛన్ సదుపాయం కల్పించాలని, రైల్వే పాసులు జారీ చేయాలని,జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతి నిధ్యం కల్పించాలని, జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్ ఎన్ రామకృష్ణ వై.రామకృష్ణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, త్రినాథ్, నాయుడు, ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి నగేష్ బాబు, ఆనంద్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ ఎస్ జగన్మోహన్,కోశాధికారి కేవీ శర్మ,సంయుక్త కార్యదర్శి బీ ప్రసాద్,కార్యనిర్వాహక సభ్యులు అరుణ్ భాస్కర్ (హరి),వీ గణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా నిలబడాలన్న ఎమ్మెల్యే

**భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో గంటా**



**విశాఖ,భీమిలి, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4:** దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమానికి కృషి చేసి.. వారికి అండగా నిలబడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ ఆఫీస్ లో కొత్త కమిటీతో సోమవారం ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోనూ.. రాష్ట్రంలోనూ.. రైతు కోసం పని చేసే ఎన్డీయే ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 వేలు.. పీఎం కిసాన్ కింద రూ. 6 వేలు కలిపి ఏడాదికి రూ. 20 వేల చొప్పున 46.85 లక్షల మంది రైతులకు రూ. 9 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు వెల్లడించారు. రైతు బిడ్డగా వ్యవసాయ కష్టం తనకు తెలుసునని.. పండించే పంట ధర నిర్ణయించుకోలేని నిస్సహాయత రైతుదని ఆవేదన వ్యక్తం చేశారు. భీమిలిలో బలమైన జనసేన నాయకుడైన పంచకర్ల సందీప్ కూటమి ధర్మానికి కట్టుబడి.. తనకు 93 వేల రీసౌండ్ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజకీయంగా భవిష్యత్ లో సందీప్ ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు. అధికారంలో ఉండగా ఇంట్లో నుంచి బయటకు రాకుండా చంద్రబాబు గేటును తాళ్లతో కట్టేసిన.. విశాఖలో పవన్ కళ్యాణ్ ను హెూటల్ నుంచి బయటకు రానివ్వని, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందనడం పట్ల మండిపడ్డారు. చంద్రబాబు తలుచుకుంటే జగన్ ఇంట్లోంచి కాలు సైతం బయట పెట్టలేరని వ్యాఖ్యానించారు. కేవలం ప్రజాస్వామ్యంపై గౌరవంతో జగన్ పర్యటనలకు 2 వేల నుంచి 3 వేల మంది పోలీసులను రక్షణ కోసం ఉంచుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇదే స్థాయిలో కొనసాగితే ఒక్క సీటు కూడా దక్కదనే ఫ్రస్టేషన్ లో జగన్మోహన్ రెడ్డి పిచ్చి పీక్స్ కి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రధాన కేసుల్లో నిందితుడుగా ఉన్న దోషులను స్వాతిముత్యాలుగా ప్రజలకు పరిచయం చేసిన ఆణిముత్యం జగన్మోహన్ రెడ్డి అని విమర్శలు గుప్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవి, మాజీ మంత్రి పడాల, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నాయకులు సరగడ అప్పారావు, డి.ఎ.ఎన్. రాజు, కసిరెడ్డి దామోదరరావు, చెట్టిపల్లి గోపీ, కైలాష్ నాయుడు, బొడ్డేటి రఘు, కైలాష్ రెడ్డి, అక్కరమాని వెంకట్రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవోపా నగదు ప్రోత్సహకాలకు దరఖాస్తులు చేసుకోండి

**- అధ్యక్షులు జెవికెఎస్ ప్రసాద్**



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:** అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన ఆర్యవైశ్య విద్యార్థులకు త్వరలో జరగబోయే కార్యక్రమంలో నగదు ప్రోత్సహకాలు అందజేయనున్నట్లు ఆర్యవైశ్య విద్యానిధి అధ్యక్షులు జెవికెఎస్ ప్రసాదు తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో చదివిన ఆర్యవైశ్య విద్యార్థులు 10వ తరగతి, ఇంటర్, ఎంసెట్ పరీక్షలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులు తమ ఫోన్ నంబర్కు 9491218777 వారి మార్క్ లిస్టులు, ఫోను నంబరు, ఇతర వివరాలు పంపి సంప్రదించాలని కోరారు. కమిటీ నిర్ణయం మేరకు దాతల సహకారంతో నగదు ప్రోత్సహకాలను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఆర్యవైశ్య విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భోజన ప్రియులకు సోగ్గాడి కోడి పలావ్



**తెనాలి ఆగస్టు04(లక్ష్యం న్యూస్) :** ఆహార ప్రియులను మెప్పించి, నోరూరించే రుచికరమైన వంటకాలను తెనాలి ప్రాంత ప్రజలకు అందించి ఆహారప్రియుల మనస్సులను మెప్పించాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కారుమంచి సునీల్ సందీప్ అన్నారు.సోమవారం ఐలమ్మ రజక చెరువు దగ్గర ఏర్పాటుచేసిన నూతనంగా ఏర్పాటుచేసిన సోగ్గాడి కోడిపలావ్ బోజన శాలను పాత్రికేయులు పెరుగు రాంప్రసాద్‌తో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా సునీల్ మాట్లాడుతూ అందరూ నచ్చేవిధంగా నోరూరించేపసందైన వంటకాలను ఆహార ప్రియులకు అందించడమే లక్ష్యంగా సోగ్గాడి కోడి పలావ్ ఆహారశాల ఉండాలన్నారు. నాణ్యత, శుచి, శుభ్రత ప్రధాన కొలమానాలుగా ఆహారపదార్థాలను తయారు చేయాలని జర్నలిస్ట్ పెరుగు రామ్ ప్రసాద్ అన్నారు. పోటీ ప్రపంచం లో రాణించాలంటే రుచికరమైన ఆహారంతో పాటు శుచి, శుభ్రత పాటించాలని సూచించారు. అలాగే సంప్రదాయవంటలతో శాఖాహార భోజనం, మాంసాహారం తయారీ లో చేయితిరిగిన నలభీములతో వంటలు తయారు చేయిస్తున్నట్లు హెూటల్ నిర్వహకులు ఎం. మాల్యాద్రి తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు వి.మణికాంత్ (బాబీ), బి.సుధాకర్, అంకమహేశ్, హెూటల్ నిర్వహకులు, స్నేహితులు పొందుగల చైతన్య,బొనిగల ప్రదీన్ తదితరులు పాల్గున్నారు.



# స్మార్ట్ మీటర్ల వద్దంటూ సంతకాల సేకరణ

**మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్) :** అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ సోమవారం మంగళగిరి పట్టణంలోని రత్నాలు చెరువులో విద్యుత్ వినియోగదారుల నుంచి స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగిస్తే విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని అన్నారు. కరెంటును కూడా సెల్ఫోన్ రీఛార్జ్ లాగా రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈనెల 5వతేదీన మంగళగిరి పట్టణంలోని విద్యుత్ కార్యాలయం వద్ద వామపక్షాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. విద్యుత్ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రత్నాల శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, పట్టాభి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**కొల్లిపర ఆగస్టు04(లక్ష్యం న్యూస్) :** మండలంలో మాజీ మంత్రి వర్యులు శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కొల్లిపర మండల పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వల్లభాపురం గ్రామానికి చెందిన తాడిబోయిన కమలబాబు1,34,018 రూపాయలు, కొల్లిపర గ్రామానికి చెందిన వంగా సంధ్యారాణి 63,795, బొంతు మంగమ్మ 23,200, దావులూరు గ్రామానికి చెందిన పఠాన్ మగబుల్ 42,627, దంతలూరు గ్రామానికి చెందిన మున్నంగి సాంబశివరావు 20,524, మొత్తం 2,84164 రూపాయల చెక్కులను 5గురు లబ్ధిదారులకు ఆలపాటి పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు భీమవరపు చినకోటి రెడ్డి, భీమవరపు లంక కోటి రెడ్డి, కంచర్ల అమృతరాజు, బొంతు చంద్రిక, కొఠారు ఆంజనేయులు, దాసరి నరసయ్య, పోపూరి వెంకటేశ్వరరావు, విప్పల రమేష్ రెడ్డి, ఆళ్ల సురేష్ రెడ్డి, బొట్ట శ్రీరాముల రెడ్డి, గుదిబండి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# తక్షణమే పరిశీలించి పరిష్కరిస్తా






- జేసీసీ నేతలకు కలెక్టర్ లక్ష్మీ శ భరోసా
- ప్రెస్‌క్లబ్‌ను అందరిదిగా మార్చండి... అంటూ కలెక్టర్‌కు వినతిపత్రం
- ఏళ్ల తరబడి సాగుతుంది.. తక్షణమే తేల్చండి
- జేఏసీ నేతల విజ్ఞప్తి

**విజయవాడ, ఆగస్టు 4 (లక్ష్యం ప్రతినిధి) :** మీ ప్రెస్‌క్లబ్ సమస్యను నేను వచ్చిన తరువాత నుంచి వింటున్నానని, మీ సమస్యల పరిష్కారానికి మీకు వెన్నుదండుగా ఉంటూ పూర్తి స్థాయిలో పరిశీలించి జర్నలిస్టులందరికి మేలు జరిగేలా చూస్తానని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా భరోసా ఇచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్ సాధనా జేఏసీ ఆధ్వర్యంలో సేవ్ ప్రెస్‌క్లబ్ పేరిట ముందుగా డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన అనంతరం ర్యాలీగా వచ్చి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్ ప్రెస్‌క్లబ్ సాధనా జేఏసి నాయకులతో మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్‌లమీద కలెక్టర్ల పాత్ర ఏ విధంగా ఉందో పరిశీలించి న్యాయం చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. దీర్ఘకాలికంగా ఉన్న అనేక సమస్యలపై స్పందిస్తానని మాట ఇచ్చారు. త్వరలో ఇరు వర్గాలను పిలిచి అన్ని పత్రాలను పరిశీలిస్తానని అన్నారు.

అనంతరం జేఏసి నేతలు సమస్యను సత్వరం పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

విజయవాడ జర్నలిస్టుల సంక్షేమం కోసం అలనాటి సీనియర్ జర్నలిస్టు పెద్దల నేతృత్వంలో జులై 1971లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత కాసు బ్రహ్మానంద రెడ్డి "ప్రెస్ క్లబ్, విజయవాడ" కు శంకుస్థాపన చేశారని, అయితే "ప్రెస్ క్లబ్" మాదే అంటున్న ఏపీయూడబ్ల్యూజే హైదరాబాద్ లో ఏప్రియల్ 1975లో రిజిస్ట్రేషన్ అయినట్టుగా డాక్యుమెంట్స్ కనబడుతున్నాయనీ సిపి దృష్టికి తీసుకెళ్లారు. 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 1975లో రిజిస్టర్ అయిన ఏపీయూడబ్ల్యూజే కు ఎలా చెందుతుంది, అదేవిధంగా అలనాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995లో ప్రెస్ క్లబ్ పేరు తోనే మొదటి అంతస్తును ప్రారంభించి ఉన్నారనీ, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో ఉన్న 1971 శిలాఫలకంలో కానీ 1995 శిలాఫలములో కానీ ఎక్కడ కూడా ఏపీయూడబ్ల్యూజే అనుబంధమని ప్రస్తావన రాలేదన్నారు. ఇక ఏపీయూడబ్ల్యూజే చెబుతున్న ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ బేలా 264 / 2018 లో ప్రెస్ క్లబ్ తమ అనుబంధం అంటూ రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 2018 లో కొంతమంది కలిసి చేసుకున్న రిజిస్ట్రేషన్ ఎలా న్యాయ సమ్మతం అని సాధన సమితి నేతలు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ విషయంలో గత రెండు సంవత్సరాల క్రితమే అప్పటి సబ్ కలెక్టర్ నివేదికను కలెక్టర్ కి ఇచ్చి ఉన్నారన్నారు. ఇంత వరకు సబ్ కలెక్టర్ ఇచ్చిన నివేదికపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కలెక్టర్‌కు వివరించారు. కాబట్టి మీరు కూడా దయచేసి నిజానిజాలు నిగ్గు తేల్చి విజయవాడలోని జర్నలిస్టులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ ను తమ అదుపులో ఉంచుకున్న ఆ నాయకులు విజయవాడ జర్నలిస్టుల సంక్షేమాన్ని మరచి ప్రెస్ క్లబ్ డబ్బును దారి మళ్లించటమే కాక రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థలకు భారీగా బకాయి పడ్డారన్నారు.

అందులో భాగంగా ఇప్పటికే ఇరిగేషన్ శాఖ వారు కోటి 82 లక్షలకు పైగా కట్టాలని డిమాండ్ నోటీసిస్తూ ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయవలసిందిగా ఇరిగేషన్ శాఖ నోటీస్ ఇచ్చిందన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ నిర్వాహకులుగా ఉన్న వారు వాటర్ టాక్స్ కట్టకపోతే మున్సిపల్ వారు డిస్ కనెక్ట్ చేశారని, అయితే దానిని అనధికారికంగా ఏపీయూడబ్ల్యూజే నేతలు తిరిగి నీటి చౌర్యానికి పాల్పడ్డారని నాలుగు లక్షల 50 వేలు పెనాల్టీని విధిస్తూ మున్సిపల్ వారు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు.

అదేవిధంగా "ప్రెస్ క్లబ్ సొంత బిల్డింగ్" కి మాత్రమే ప్రాపర్టీ టాక్స్ మినహాయింపు జీవో వర్తిస్తుండగా వారు యూనియన్ పేరు మీద జర్నలిస్టుల సంక్షేమ మరిచి ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని వాడుతున్నారని ప్రెస్ క్లబ్ ఆదాయం దుర్వినియోగం అవుతుందనీ వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వారీ ఆడిటే పెద్ద ఉదాహరణ గా పేర్కొన్నారు.. ప్రెస్ క్లబ్ కు 2018 రిజిస్ట్రేషన్ తప్ప దానికి కనీసం బ్యాంక్ ఎకౌంట్ కూడా లేకుండా ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని యూనియన్ ఆదాయంగా చూపెట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిధులకు, దాతల ఫండ్స్ కి "ప్రెస్ క్లబ్" అంటూ. జర్నలిస్టుల సంక్షేమం వచ్చేవరకు ఇది యూనియన్ సంబంధించినదని వారు చేస్తున్న వాదనపై విచారణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో దాదాపు 1500 పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 500 వరకు వివిధ కేడర్లలో జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే ఇప్పుడు ఉన్న ప్రెస్ క్లబ్ కార్యవర్గం కేవలం 122 మందే సభ్యులను, అది కూడా యూనియన్ సభ్యులనే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చూపించి కమిటీ ప్రకటించు కున్నారన్నారు. ఆ 122 మందిలో వర్కింగ్ జర్నలిస్టులు అతి తక్కువగా ఉన్నారనీ,. గుంటూరు, కర్నూల్ వారిని కూడా విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యులుగా చూపెట్టారనీ వారు తెలిపారు. అనేక ప్రముఖ పత్రికలకు, ఛానల్‌కు, నిజంగా నడుస్తున్న ప్రాంతీయ పత్రికల మీడియా ప్రతినిధులకు మెంబర్ షిప్ లేదనీ, వారి మెంబర్షిప్ లిస్ట్ మీద కూడా ఎంక్వయిరీ చేసి వర్కింగ్ జర్నలిస్టులో నిర్ధాయించవలసిందిగా కోరారు. దాని పైన మేము అధికారుల దృష్టికి గత మూడు సం. సంవత్సరాల నుంచి తీసుకు వెళ్తున్నామని.. ఇంతవరకు ఎటువంటి న్యాయం జరగలేదని తక్షణమే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తరహాలో కలెక్టర్‌కు ఉన్న విచక్షణా అధికారాలు వినియోగించి జర్నలిస్టులందరికి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.కలెక్టర్‌ని కలిసిన వారిలో విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిదీ సాధన సమితి నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, మహాటివి గాంధీ, కె. ప్రసాద్ బాబు, చందన మధు, కాకుమాను వెంకట వేణు, మరీదు ప్రసాద్ బాబు, వి.వి. వెంకటేశ్వర రావు, గణపతిరావు, ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు రామకృష్ణ, రంగనాయ కులు, అంతరాత్మ శ్రీనివాసరావు, ఎస్ ఆర్, పసుపులేటి చైతన్య, తెలుగు తేజం బాబూరావు, కోటరాజా, కోటేశ్వరరావు, ప్రశాంత్, మల్లిఖార్జునరావు, తాడికొండ బాలాజీ, దార్ల ఉదయ్ కుమార్, వల్లూరి రవిశేఖర్, నారా నాగరాజు, నాగార్జున, భాషా, ఆనంద్, దావులూరి దయాకర్, జమలయ్య, భూపతిరాజు రమేష్ కుమార్ రాజు, నరేష్, సుబ్బారావు, విజయ్, చందు, గుంటూరు శ్రీనివాస్, చందారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా... టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు గొప్ప ధీమా : ప్రత్తిపాటి

**- పున్నారావు, పోతురాజు కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది : ప్రత్తిపాటి.**

**- యువనేత లోకేశ్ నాయకత్వంలో పార్టీ భవిష్యత్‌లో గొప్ప విజయాలు సాధిస్తుంది : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట ఆగష్టు 04(లక్ష్యం న్యూస్) :** తెలుగుదేశం సైనికులసంక్షేమం.. సంతోషానికి టీడీపీ అధినాయకత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని, ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం.. కార్యకర్తల పిల్లల యోగక్షేమాలు, చదువుసంధ్యలు చూడటంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన చంద్రన్నబీమా నిజంగా లక్షలాది టీడీపీ కుటుంబాలకు గొప్ప ధీమాగా నిలుస్తోందని ప్రత్తిపాటి అన్నారు.

**పున్నారావు, పోతురాజు కుటుంబాలకు అండగా ఉంటాం...**

ఇటీవలి కాలంలో రెండు వేర్వేరు దుర్ఘటనల్లో ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో ప్రమాద బీమా



పరిహార చెక్కులు అందించారు.

చిలకలూరిపేట పట్టణానికి చెందిన దాసరి పున్నారావు, యడ్లపాడు మండలం మైదవోలు గ్రామవాసి పల్లపు పోతురాజులు ఇటీవల మరణించిన నేపథ్యంలో, ప్రత్తిపాటి సోమవారం వారి కుటుంబసభ్యులతో మాట్లాడి, ఒక్కో కుటుంబానికి పార్టీ అందించిన రూ. 5లక్షల విలువైన చెక్కులు అందించి, వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. పార్టీ పటిష్టత, గౌరవం కోసం పాటుపడిన పున్నారావు, పోతురాజుల ఆత్మకుశాంతి కలగాలని వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని ప్రత్తిపాటి చెప్పారు.

**యువనేత లోకేశ్ సారథ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుంది**

ప్రత్తిపాటి మాట్లాడుతూ... దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనంత కార్యకర్తల బలం టీడీపీకి ఉందని, వారే పార్టీ సైన్యమని, ప్రజలకు మంచి చేయడంలో వారు నిస్వార్థంగా తమసేవలు అందిస్తారని తెలిపారు. అటువంటి కార్యకర్తల్ని ఆదుకోవాలన్న ధృఢచిత్తంతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రమాదబీమా సౌకర్యం కల్పించారన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక పార్టీకి యువరక్తం ఎక్కించి నూతనోత్తేజం తీసుకొచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. లోకేశ్ సారథ్యంలో పార్టీ ఇటీవలే కోటిసభ్యత్వాలు పూర్తిచేసుకుందని, కోటిమంది సైన్యాన్ని నడిపించడంలోను, వారి సాధకబాధకాలు తెలుసుకోవడంలోను యువనేత లోకేశ్ చురుగ్గా వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

సొంత సోదరుడిలా అన్నివేళల కార్యకర్తలకు అండగా నిలుస్తున్న లోకేశ్ నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరు సదాశివరావు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, గట్టినేని రమేష్, ఇనగంటి జగదీష్, నక్క కోటేశ్వరరావు, నక్క పోతురాజు, వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు దశల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 04:** ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మూడు దశల్లో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని, దేశభక్తి భావజాలాన్ని ప్రజల్లో నింపే విధంగా విస్తృత ప్రచార క్యాంపెయిన్లు నిర్వహించాలని సూచించారు. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయుట, ర్యాలీలు చేపట్టుట, ఇతర కార్యక్రమాల నిర్వహణలో ప్రోత్సాహం అందించాలని చెప్పారు. ఈ మేరకు సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల కాపీని అధికారులకు చదివి వినిపించారు. మొదటి దశ ఆగస్టు 02 నుంచి 08వ తేదీ వరకు, రెండోది 09 నుంచి 12వ తేదీ వరకు, 13 నుంచి 15వ తేదీ వరకు మూడో దశ ఉంటుందని వివరించారు. తిరంగతో సెల్ఫీ, ప్రభాత్-ఫెరిస్, తిరంగ ర్యాలీలు (బైక్, సైకిల్ ర్యాలీలు సహా), తిరంగ ప్రదర్శనలు, ఇతర అట్టడుగు స్థాయి జనభాగీదారీ కార్యక్రమాలు ఇమిడి ఉంటాయని స్పష్టం చేశారు. ఆగస్టు 15న దేశవ్యాప్తంగా ఇళ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ ప్రదేశాలలో తిరంగను ఎగురవేసేదాకా తిరంగా వేడుకలు కొనసాగుతాయని పేర్కొన్నారు. సెల్ఫీలను www.harghartiranga.com వెబ్ సైట్ ద్వారా అప్లోడ్ చేయవచ్చని సూచించారు. అధికారులు, ప్రజలు హర్ ఘర్ తిరంగా వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, టూరిజం అధికారిణి జె. మాధవి పాల్గొన్నారు.

# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 99 వినతులు

**- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**






**విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 04 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 99 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 99 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 16, 3వ జోన్ కు 11, 4వ జోన్ కు 06, 5వ జోన్ కు 14, 6వ జోనుకు 18, 7వ జోన్ కు 04, 8వ జోన్ కు 15, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 10, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 54, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 99 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం అదనపు కమీషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పల్లమరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, కె.శ్రీనివాసరావు, వై.కృష్ణారావు, కార్యనిర్వాక ఇంజినీరు శ్రీధర్, డిడిహెచ్ ఎం. దామోదర రావు,పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.ప్రసన్న వాణి, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, మేరీ గోల్డ్, డీసీపీలు హరిదాసు, రామ్మోహన్, వెంకటేశ్వరరావు ,ఏసీపీ లు రామలింగేశ్వర రెడ్డి, వెంకటరావు, రామక్రిష్ణ, షబ్నమ్ శాస్త్రి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎస్టేట్ ఆఫీసరు పి.సన్యాసినాయుడు, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం



**తెనాలి ఆగస్టు04(లక్ష్యం న్యూస్) :** స్థానికగాంధీనగర్లోని షిరిడిసాయి వృద్ధాశ్రమంలో, రైల్వేస్టేషన్ వద్ద నిరుపేదలకు, శ్రీ మహత్మగాంధి శాంతి వృద్ధాశ్రమంలో శ్రీ వేంకటేశ్వర యోగా సేవ కేంద్రం అధర్వంలో ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర, సోదరుడు సతీష్ చంద్ర వర్గంతి సందర్భముగా తండ్రి చదలవాడ వేణుగోపాలరావు,తల్లి నయినతార కుటుంబ సభ్యుల సహకారంతో ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వి యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య మాట్లాడుతూ యోగ సభ్యులు మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో పలు ఆశ్రమాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవా భక్తుని ఉమామహేశ్వర రావు, జాస్తి భుజంగా రావు, కుర్రా శ్రీను పలువురు యోగా సాధకులు దివంగత సతీష్ చంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మూడు దశల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

**- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 04 :** విశాఖపట్టణం :ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా మూడు దశల్లో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని, దేశభక్తి భావజాలాన్ని ప్రజల్లో నింపే విధంగా విస్తృత ప్రచార క్యాంపెయిన్లు నిర్వహించాలని సూచించారు. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయుట, ర్యాలీలు చేపట్టుట, ఇతర కార్యక్రమాల నిర్వహణలో ప్రోత్సాహం అందించాలని చెప్పారు. ఈ మేరకు సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల కాపీని అధికారులకు చదివి వినిపించారు. మొదటి దశ ఆగస్టు 02 నుంచి 08వ తేదీ వరకు, రెండోది 09 నుంచి 12వ తేదీ వరకు, 13 నుంచి 15వ తేదీ వరకు మూడో దశ ఉంటు oదని వివరించారు. తిరంగ తో సెల్ఫీ, ప్రభాత్-ఫెరిస్, తిరంగ ర్యాలీలు (బైక్, సైకిల్ ర్యాలీలు సహా), తిరంగ ప్రదర్శనలు, ఇతర అట్టడుగు స్థాయి జనభాగీదారీ కార్యక్రమాలు ఇమిడి ఉంటాయని స్పష్టం చేశారు. ఆగస్టు 15న దేశవ్యాప్తంగా ఇళ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ ప్రదేశాలలో తిరంగను ఎగురవేసేదాకా తిరంగా వేడుకలు కొనసాగుతాయని పేర్కొన్నారు. సెల్ఫీలను www.harghartiranga.com వెబ్‌సైట్ ద్వారా అప్లోడ్ చేయవచ్చని సూచించారు. అధికారులు, ప్రజలు హర్ ఘర్ తిరంగా వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, టూరిజం అధికారిణి జె. మాధవి పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటా.. ప్రత్తిపాటి..

**చిలకలూరిపేట ఆగస్టు 04(లక్ష్యం న్యూస్):** పట్టణములోని 29వ వార్డులో సుపరిపాలన, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు వార్డు పర్యటనకు వెళ్లిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఆయనదృష్టికితీసుకువచ్చారు. ముఖ్యంగా, ఒక స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల పాముల సంచారం పెరిగిందని, దానిని శుభ్రం చేయించాలని కోరారు. ప్రజల విజ్ఞప్తికి స్పందించిన ప్రత్తిపాటి ఆ స్థలాన్ని శుభ్రం చేయించలని మున్సిపల్ కమిషనర్ కుఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని చదును చేసి, చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలీ, యూనిట్ ఇన్‌ఛార్జి ముల్ల కరీముల్లా, వార్డు సెక్రటరీ షేక్ కాలేష, ఆర్పీ షేక్ గౌస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు తీసుకున్న తక్షణ చర్యకు 29వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలు తమ ఇంటి వద్దకే వస్తున్నాయని, తమ సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని వారు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

**- మృతి చెందిన సాయి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నసీర్ పరామర్శ**



**గుంటూరు ఆగస్టు 05, లక్ష్యం ప్రతినిధి:** కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తొమ్మిదో డివిజన్ ప్రెసిడెంట్ కన్నెబోయిన సాయి మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్యే నసీర్ ఆయన స్వగృహానికి వెళ్లి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగుదేశం పార్టీకి సాయి చేసిన సేవలు ఎనలేనివని చెప్పారు. మొదటి నుంచి నిబద్ధతగల కార్యకర్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కుట్రలు, కుతంత్రాలు ఎదుర్కొని నిలబడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ఊపిరి అని, పార్టీ కష్టకాలంలో అండగా నిలిచారని పేర్కొన్నారు. సాయి మృతి తనను బాధించిందని, కుటుంబ సభ్యులకు పార్టీ పరంగా అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్త నిధి ద్వారా ఆదుకుంటున్నామని పేర్కొన్నారు.

# మా బాటను కాపాడండి...

**ప్రతిపాడు ఆగస్టు 04 లక్ష్యం ప్రతినిధి :** గుంటూరు జిల్లా ప్రతిపాడు నియోజకవర్గం ప్రతిపాడు మండలం యనమదల గ్రామంలోని 12 కుటుంబాల వారు ప్రతిపాడు తాశిల్దార్ కి మా బాటను కాపాడండంటూ విన్నవించుకున్నారు. కొందరు వ్యక్తులు మా బాటను ఆక్రమించుకొని మాకు రాకపోకలు లేకుండా చేస్తున్నారంటూ తాసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చారు మా స్థలాలు పరిశీలించి మా బాట అన్యాక్రాంతం కాకుండా చూడాలంటూ తాసిల్దార్ సుజాత దేవికి వినతి పత్రం అందజేశారు. తాసిల్దార్ పరిశీలించి తగు న్యాయం చేస్తామన్నారు.



## ఆత్మకూరులో మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో నాలుగు స్మశాన వాటికల మౌళిక సదుపాయల కల్పనకు శంకుస్థాపన



మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్)మంగళగిరి: మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో ఆత్మకూరు గ్రామంలో నాలుగు స్మశాన వాటికల మౌళిక సదుపాయల కల్పనకు స్థానిక నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. గౌడ, పద్మశాలి, కాపు, రెడ్డి స్మశాన వాటికల చుట్టూ అంతిమ సంస్కారాల షెడ్లు, లాకర్, వెహికిల్ షెడ్లు, గ్రీనరీ, గార్డెన్, రోడ్స్, లైటింగ్, బాత్రూమ్‌లు, వాటర్ ట్యాంక్ తదితర సదుపాయల కల్పన శ్రీకారం చుట్టారు. ఇంతకు ముందే గౌడ, కాపు స్మశాన వాటికలకు ప్రహరీ గోడలు నిర్మించగా, మిగిలిన స్మశాన వాటికలకు ప్రహరీ గోడల నిర్మాణంతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టారు. స్మశాన వాటికలను అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌కు గ్రామస్థులు, స్థానిక నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చొవతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాన్యం మల్లీశ్వరి, శానం మాణిక్యాలరావు, వేణుగోపాల స్వామి ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ మోదుకూరి రవికుమార్, శివాలయం ట్రస్ట్ బోర్డు మెంబెర్ సంగెపు భావనాఋషి, జొన్నకూటి శ్రీనివాసరావు, తాత కోటయ్య, మాన్యం సుబ్బారావు, పడమట దుర్గారావు, గద్దె రామస్వామి, పద్మశాలి సంఘ పెద్దలు పుట్ట దయమూర్తి, పుట్ట శ్రీను, యలమర్ది రామారావు, బీసీ సంఘ పెద్దలు తమ్మిశెట్టి రమణయ్య, మాన్యం సాంబయ్య, పడమటి పుల్లారావు, మధు, కాపు సంఘపెద్దలు మల్లాది జయకృష్ణ, తిరుమలశెట్టి పెద కోటయ్య, దూళిపూడి సీతారామయ్య, ఆకాచం రామకృష్ణ, సోమరోతు శివ నాగేశ్వరరావు, మోతుకురి రవి, మల్లాడి జయకృష్ణ, వసంతరావు, ఆకాశం శివరామకృష్ణ, తిరుమలశెట్టి పెద్దకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆలోకం సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్...



చిలకలూరిపేట ఆగస్టు 4 (లక్ష్యం న్యూస్):యడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామ సీనియర్ నాయకులు ఆలోకం శ్రీనివాసరావుతండ్రి సుబ్బారావు గత నెల 25న స్వర్గస్తులైనారు. ఈరోజు వారి పెద్దకర్మ సందర్భంగా వారి స్వగృహం వద్ద ఉన్న వారి చిత్రపటానికిశాసనమండలి సభ్యులుమర్రి రాజశేఖర్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంటమండెపూడి శ్రీనివాసరావు, మాకినేని కృష్ణమూర్తి,కోయసీతారామయ్యతదితరులున్నారు.

నాదెండ్ల మండలం కనపర్రు గ్రామ సీనియర్ నాయకులు పూదోట దుస్టేనయ్యా స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు.ఈ కార్యక్రమంలో వారి వెంట నంబూరి మరియదాసు , మల్లవరపు ప్రతాప్, మాలే వెంకటస్వామి, సీనియర్ పాత్రికేయులు జరుగుల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

### నూతన మార్గదర్శకాలకు అనుగుణంగా పిల్లల దత్తత సంబంధిత పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 04 : కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం పిల్లల దత్తత ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాన్ కార్డు, ఆదాయ, వయస్సు, నివాస, వివాహ, ఆరోగ్య ధృవీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొంటూ సంబంధిత పోస్టర్ను సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సూచనలు చేశారు. దత్తత తీసుకోవాలనుకునే వారు అదనపు సమాచారం కొరకు దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, ఐసీడీఎస్ పీడీ, ఇతర అధికారులను గానీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారిని గానీ లేదా %ఒఒం.ఝతీఝ.ఒఎ.ర్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో ఆయనతో పాటు జేసీ కె.మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, ఐసీడీఎస్ పీడీ రామలక్ష్మి పాల్గొన్నారు.

## నేడు నెహ్రూనగర్ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :33/11కెవి శుద్ధ గుంతల సబ్ స్టేషన్ నుంచి వస్తున్నటువంటి 11కెవి మాచర్ల టౌన్-2 ఫీడర్ నందు రెక్టిఫికేషన్ పనులు నిమిత్తము మంగళవారం నెహ్రూ నగర్, గుంటూరు రోడ్ ,శివప్రియ నగర్ ఏరియాలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మాచర్ల విద్యుత్ శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా ప్రకటనలో కోరారు.

# నవులూరు గ్రామంలో మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో సమాధుల తోటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్): మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని మక్కెవారిపేటలో ఉన్నటువంటి సమాధుల తోటలో అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. సమాధుల తోటలో మౌళిక వసతులు లేకపోవడంతో పాటు భూమి అంతా తుప్పలతో ఉండటంతో మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీనిపై గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నాటి నుండి సమాధుల తోటను ఎవరూ పట్టించుకోలేదని, మంత్రి నారా లోకేష్ అభివృద్ధికి చర్యలు చేపట్టడం అభినందనీయం అన్నారు. మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో సమాధుల తోటలో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు సుందరీకరంగా తీర్చిదిద్దటం జరుగుతుందని చెప్పారు. ప్రతిపక్షంలో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి నారా లోకేష్ త్వరితగతిని మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ



కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, పాస్టర్లు సత్యప్రకాష్, శామ్యూల్, దాసు, ఏసురత్నం, నాయకులు మట్టికొయ్య కృష్ణ, మాతంగి బాబురావు, మట్టికొయ్య అశోక్, బేతపూడి మల్లేశ్వరరావు, మట్టికొయ్య శేషగిరి పాల్గొన్నారు.

## నవులూరు టిడ్కో గృహ సముదాయాల వద్ద వాటర్ ప్లాంట్ ప్రారంభం

మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్)వాటర్ ప్లాంట్ ను మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పళ్ళబోతుల శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నవులూరు గ్రామంలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద దివిస్ లాబరేటరీ వారి సౌజన్యంతో సుజలా సేఫ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిరణ్ చంద్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ మోడల్ మంగళగిరి నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధికరమైన వాటర్ను అందించేందుకే ఈ మినరల్ వాటర్ ప్లాంట్లను దివిస్ లాబరేటరీ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరును అందిస్తున్నారని ఆయన అన్నారు. మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మంత్రి నారా లోకేష్ ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన ధ్యేయంగా ఈనెల ఆరో తారీఖున మంగళగిరి వి టి జె ఎం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నారని




జవ్వాది చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో చర్చిస్తూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విదేశాలలో పర్యటించి పరిశ్రమలను తీసుకువస్తున్నారని జవ్వాది అన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లపోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మంత్రి నారా లోకేష్ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టారని ఆయన తెలిపారు. ఇప్పటికే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలుపట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అనే విధంగా ప్రజలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ తోట పార్థసారథి, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, మర్రి ఏసుబాబు, రుద్ర కోటేశ్వరరావు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కరరావు, కొల్లి వెంకటరావు,చావలి ఉల్లయ్య ,తోట శీను బాబు, బత్తుల నాగరాజు, రుద్రూర్ రాజేష్, తోట గోపి, నవులూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భావ తరంగం వైజాగ్ 2025 పోస్టర్ విడుదల

### ఓపెక్ వ్యవస్థాపకురాలు: ప్రియాంక దండి

విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4::ఓపెక్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 8 వ తారీకున విశాఖ పబ్లిక్ లైబ్రరీలో నిర్వహించే "భావ తరంగం వైజాగ్ 2025" కార్యక్రమ పోస్టర్ ద్వారకానగర్ లో ఓపెక్ వ్యవస్థాపకురాలు ప్రియాంక దండి,కార్యదర్శి కాండవ గాయత్రి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కే పృధ్వి, జిల్లా అధ్యక్షుడు డా.విజయ్ చంద్రా విడుదల చేసారు. దేశంలో కొన్ని శక్తులు అవాస్థవాలను ప్రజల్లో ప్రచారం చేస్తూ లౌకిక వాద దేశంలో ప్రజలను విభజించి, విష సమాచారం ద్వారా ప్రజలను ప్రభావితం చేసి అరాచకాలు సృష్టిస్తు దేశ సర్వబోమాధికారాన్ని దెబ్బ తీస్తున్నారని,ప్రజాస్వామ్య వ్యవస్థలను దెబ్బటిస్తున్నారని, గాంధీ, నెహ్రు,డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి జాతీయ నాయకుల పై విష ప్రచారం




చేస్తున్నారని,అవమానిస్తున్నారని దానిని తిప్పి కొడుతూ లౌకికవాద, ప్రజాస్వామ్య దేశం భారత్ ని రక్షించుకునేలా మేధావులు, ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని ఓపెక్ వ్యవస్థాపకురాలు ప్రియాంక దండి తెలిపారు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ సెక్యూలర్, లౌకిక భారతదేశం మీద పెద్ద ఎత్తున దాడి జరుగుతోందని, కొన్ని శక్తులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, దేశంలో అన్ని వ్యవస్థలను ప్రస్తుత పాలకులు తమ జేబు సంస్థలుగా మార్చేసుకున్నారని, ప్రశ్నించిన వాళ్లను దేశ ద్రోహులుగా ముద్ర వేస్తున్నారని ఆయన అన్నారు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డా.విజయ్ చంద్రా మాట్లాడుతూ మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయ క్రీడాకు తెరలేపరని, దేశాన్ని 100 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లారని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని, దేశాన్ని విచ్చినం చేసే దిశగా ప్రస్తుత పాలకులు అడుగులు వేస్తున్నారని ఆయన విమర్శించారు, జన విజ్ఞాన వేదిక దశాబ్దాలుగా పోరాటం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, సంఘ సంస్కర్తలు, యువత పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఓపెక్ జన విజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాధి రహిత తెనాలిని నెలకొల్పటం నా సంకల్పం డాక్టర్ డి శారద

తెనాలి 04(లక్ష్యం న్యూస్)ఆగస్టు గత నెలలో డి3 శారద సర్వీస్ సొసైటీ తెనాలి ఆధ్వర్యంలో డాక్టర్ డి.శారద, సత్య సాయి నర్సింగ్ హోమ్ నందు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో కొల్లిపర,తెనాలి మండలాల ఏపిఎం. సహకారంతో 130మంది డ్వాక్రా మహిళలకు రక్త పరీక్ష, గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ కి సంబంధించిన పోప్స్మియర్ పరీక్ష, అల్ట్రా సౌండ్ స్కానింగ్ ఉచితంగా నిర్వహించారు. దానికి సంబంధించి తేడాలు ఉన్నటువంటి వారిని గుర్తించి అందులో పెద్ద గడ్డలు ఉన్నటువంటి ఇద్దరు మహిళలుకు ఉచితంగా ఆపరేషన్ చేసి గర్భసంచి తొలగించారు.వారిలో సోమ సుందరపాలెం, అంగలకుదురు గ్రామాలకు చెందిన శ్రీలక్ష్మి, శైలజలు డాక్టర్ శారదకు కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం తహసిల్దార్ ఆధ్వర్యంలో డాక్టర్ శారద రిపోర్ట్స్ పేషంట్లకి అందజేసి వారికి



మంచి చెడు తెలియపరిచారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కే. వి. గోపాలకృష్ణ డాక్టర్ శారద చేస్తున్న ఈ ఉచిత సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ. పిడి విజయలక్ష్మి పాల్గొని డ్వాక్రా గ్రూపులందరి కి మీ సేవలు ఇంకా అందించి దీనిని జిల్లా స్థాయిలో అమలు చేయుటకు సహకరిస్తామని తెలియపరిచినారు. ఎంపిడిఓ దీప్తి, ఏపిఎం జయశ్రీ, యానిమేటర్స్, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు. డాక్టర్ శారద మాట్లాడుతూ వ్యాధి రహిత తెనాలి ని నెలకొల్పటం నా సంకల్పం అన్నారు. వ్యాధి వచ్చాక బాధపడే కంటే రాకముందే అందరూ ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని నేను చేసేటటువంటి ఈ క్యాంపులను మీరందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. నేను నిర్వహించిన ఈ క్యాంపులో సుమారు 60శాతం డిసార్డర్ గమనించడం జరిగినదని, కొందరికి తగు వైద్య సలహాలు అందించడం జరిగిందన్నారు.ఈ డేటా అంతటని, తహసిల్దార్ కు అందజేయటం జరిగినదని డాక్టర్ శారద తెలిపారు.

### అదానీ కరెంటు మీటర్లను ప్రజలు తిరస్కరించాలి : సిపిఎం నాయకులు బండ్ల మహేష్



మాచర్ల లక్ష్యం ప్రతినిధి :అదానీ ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను తమ ఇళ్లకు బిగించకుండా ప్రజలు తిరస్కరించాలని సిపిఎం జిల్లా నాయకులు బండ్ల మహేష్ పిలుపు నిచ్చారు. అదానీ స్మార్ట్ మీటర్లు వద్దు, పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ నాయకులు బండ్ల మహేష్, వై. సురేష్‌లు సోమవారం పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండ్ల మహేష్ మాట్లాడుతూ ప్రజలు తాము వినియోగించిన విద్యుత్‌కు బిల్లులు చెల్లిస్తున్నారు. విద్యుత్ సంస్థ తాము బిగించిన మీటర్ల రీడిరగును తమ సిబ్బంది ద్వారా తీయిస్తూ బిల్లులు వసూలు చేస్తోంది. ఎటువంటి ఆటంకాలు లేకుండా జరుగుతున్న ఈ ప్రక్రియను అదానీ ప్రయోజనాలకు అనుగుణంగా రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం మారుస్తోందని దుయ్యబట్టారు. పనిచేస్తున్న మీటర్లను తొలగించి అదానీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను పరిశ్రమలకు, వాణిజ్య సముదాయాలకు, చిరువ్యాపారులకు బిగించారనీ, ఇప్పుడు అపార్టుమెంట్లకు, ప్రజల ఇళ్లకు బిగించడానికి వస్తున్నారని ధ్వజమెత్తారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు చీకట్లో మగ్గిపోవాల్సి వస్తుందన్నారు. అదానీకి లాభాలు చేకూర్చాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎక్కడ్కెనా స్మార్ట్ మీటర్లను బిగించేందుకు వస్తే ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటా.. ప్రత్తిపాటి..



చిలకలూరిపేట ఆగస్టు 04(లక్ష్యం న్యూస్):: పట్టణములోని 29వ వార్డులో సుపరిపాలన, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు వార్డు పర్యటనకు వెళ్లిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఆయనదృష్టికితీసుకువచ్చారు. ముఖ్యంగా, ఒక స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల పాముల సంచారం పెరిగిందని, దానిని శుభ్రం చేయించాలని కోరారు.ప్రజల విజ్ఞప్తికి స్పందించిన ప్రత్తిపాటి ఆ స్థలాన్ని శుభ్రం చేయించలని మున్సిపల్ కమిషనర్ కుఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని చదును చేసి, చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలీ, యూనిట్ ఇన్‌ఛార్జి ముల్ల కరీముల్లా, వార్డు సెక్రటరీ షేక్ కాలేష, ఆర్పీ షేక్ గౌస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు తీసుకున్న తక్షణ చర్యకు 29వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలు తమ ఇంటి వద్దకే వస్తున్నాయని, తమ సమస్యలకు వెంటనే పరిష్కారం లభిస్తుందని వారు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.

# పెందుర్తి పరిధిలో ప్రత్యేక కార్డన్ %డ% సెర్చ్ ఆపరేషన్





### వాహనాలు,బెల్ట్ షాప్,రౌడీ షీటర్ల పై చర్యలు

విశాఖపట్నం (పెందుర్తి), లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4 :నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి ఐపీఎస్ ఆదేశాల మేరకు, జోన్%-%2 డీసీపీ మేరీ ప్రసాంతి మార్గదర్శనంలో, వెస్ట్ సబ్ డివిజన్ ఎసిపి పృధ్వీ రాజు పర్యవేక్షణలో, పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున ప్రత్యేక కార్డన్ %డ% సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్ సోమవారం 5:30 గంటలకు ప్రారంభమై 7:30 గంటల వరకు రాధిచెరువు ప్రాంతంలోని జెఎన్ఎన్ యూఆర్ఎం కాలనీ పరిధిలో కొనసాగింది. ఈ సందర్భంగా పోలీసులు గల్లీ గల్లీకి వెళ్లి వాహనాలు, ఇళ్లు, అనుమానాస్పద ప్రదేశాలను తనిఖీ చేశారు.

తనిఖీలలో ముఖ్యంగా:

సరైన పత్రాలు లేని 11 వాహనాలు స్వాధీనం, వీటిని స్టేషన్‌కు తరలించారు.అనధికార బెల్ట్ షాప్ %-% అక్కడ నుండి బీరు బాటిళ్లు 4, 180 ఎమ్.ఎల్ మద్యం సీసాలు 12 స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు.సంబంధిత వ్యక్తిపై ఏపీ ఎక్సైజ్ అక్ట్ కింద కేసు నమోదు చేశారు.6 మంది రౌడీ షీటర్ల ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ.ఈ ఆపరేషన్ ఉద్దేశ్యం ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం నేరప్రవృత్తి గల వ్యక్తులపై నిఘా పెట్టడం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయని తెలిపారు.పెందుర్తి పోలీసుల ఈ చర్యతో స్థానికుల్లో విశ్వాసం పెరిగి, నేరస్తులకు గట్టి హెచ్చరిక వెళ్లింది.

# ఇది రైలు కాదు.. పట్టాలపై నడిచే శీష్‌మహల్..

# ఒక్క టికెట్ ధర రూ.21లక్షలు.. !



ఇది రైలు కాదు.. పట్టాలపై నడిచే శీష్‌మహల్.. ఒక్క టికెట్ ధర రూ.21లక్షలు.. ! అందులో ఎక్కితే ఉంటుందీ..

ఎక్స్‌ప్రెస్ రైల్లో రెండు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. వాటి పేరు మోర్ మహల్, రంగ్ మహల్. ఈ రెస్టారెంట్లలో రాయల్ ఫుడ్ నుండి ఇండియన్, ఫారిన్, కాంటినెంటల్, మేవారీ వరకు అన్ని రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. ఆహారాన్ని వడ్డించడానికి 24 క్యారెట్ల బంగారు పూత పూసిన పాత్రలను ఉపయోగిస్తారు. ఈ రైలులో బాత్రూమ్ నుండి షవర్ తో బెడ్ రూమ్, మినీ బార్, లైవ్ టీవీ మొదలైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో%భారతదేశంలో ప్రతిరోజూ వేలాది రైళ్లు పట్టాలపై నడుస్తాయి. ఆ రైలు ఛార్జీ ఆయా కోచ్‌ను బట్టి వసూలు చేయబడుతుంది. కొన్ని ఛార్జీలు వందలలో, మరికొన్ని వేలలో ఉంటాయి. కానీ, ఈరోజు మనం మాట్లాడుకోబోయే రైలు ఛార్జీ లక్షల్లో ఉంటుంది. అంత డబ్బుతో మీరు ఒక ఫ్లాట్ లేదా లగ్జరీ కారు కొనుక్కోవచ్చు. కానీ, ఇంత భారీగా ఛార్జీలు వసూలు చేస్తున్నారంటే.. ఈ రైలులో ఏదో ప్రత్యేకత ఉండాలి. అవును మీ డౌట్ నిజమే.. ఈ రైలులో మీరు రాజులు, మహారాజుల అనుభూతిని పొందుతారు. ఇది భారతదేశంలోని అత్యంత ఖరీదైన రైళ్లలో ఒకటి. ప్రయాణ సమయంలో ప్రయాణీకులకు అందించే విలాసవంతమైన సౌకర్యాలు అంతలా ఉంటాయి. కాబట్టి.. ప్రజలు కూడా ఖర్చు ఎక్కువైనా సరే.. సంతోషంగా లక్షల్లో చార్జీలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.

భారతదేశంలోని ఈ రైలు ఛార్జీలు ఫైవ్ స్టార్ హోటళ్ల ఛార్జీలతో పోటీపడతాయి. భారతదేశంలో అత్యంత ఖరీదైన రైలు పేరు 'మహారాజా ఎక్స్‌ప్రెస్' పేరుతో ఉంది. దాని అద్దె వేలల్లో కాదు, లక్షల రూపాయల్లో ఉంటుంది. రైలులో విలాసవంతమైన ప్రయాణం మీకు మహా రాజులా అనుభూతిని కలిగిస్తుంది.రైలు ప్రయాణంలో ప్రజలకు విలాసవంతమైన అనుభూతిని అందించడానికి 2010 సంవత్సరంలో మహారాజా ఎక్స్‌ప్రెస్ ప్రారంభించబడింది. ఈ రైలులో 23 కోచ్‌లు ఉన్నాయి. కానీ, 88 మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించగలరు. దీన్ని బట్టి రైలులో ప్రయాణీకుల సౌకర్యం, శ్రేయస్సుపై ఎంత శ్రద్ధ చూపబడుతుందో మీరు ఊహించవచ్చు. రైలును ఒక రాజభవనంలా అలంకరించారు. రాజ శైలి కుర్చీలు, టేబుళ్లు, పడకలు, ఆహారం, కావాల్సిన అన్ని రకాల డ్రింక్స్ కోసం ఏర్పాట్లు ఉన్నాయి.మహారాజా ఎక్స్‌ప్రెస్ రైల్లంటే.. పట్టాలపై నడుస్తున్న రాయల్ హోటల్‌లా ఉంటుంది. దీనిలో ఆన్‌బోర్డ్ రెస్టారెంట్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, లాంజ్ బార్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో %బాజు% టీవీ, అంతర్జాతీయ కాలింగ్, ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్ లాకర్, అల్మారా, వేడి, చల్లటి నీటితో కూడిన ప్రైవేట్ బాత్రూమ్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి.మహారాజా ఎక్స్‌ప్రెస్‌లో రెండు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. వాటి పేరు మోర్ మహల్, రంగ్ మహల్. ఈ రెస్టారెంట్లలో రాయల్ ఫుడ్ నుండి ఇండియన్, ఫారిన్, కాంటినెంటల్, మేవారీ వరకు అన్ని రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. ఆహారాన్ని వడ్డించడానికి 24 క్యారెట్ల బంగారు పూత పూసిన పాత్రలను ఉపయోగిస్తారు.ఈ రైలులో ప్రెసిడెన్షియల్ సూట్, డీలక్స్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, సూట్ వంటి అనేక ఎంపికలు ఉన్నాయి. ఈ రైలులో బాత్రూమ్ నుండి షవర్ తో బెడ్ రూమ్, మినీ బార్, లైవ్ టీవీ మొదలైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో లైవ్ టీవీ, ఎయిర్ కండిషనర్లు, బయటి దృశ్యాన్ని ఆస్వాదించడానికి పెద్ద కిటికీలు ఉన్నాయి.ఈ రైలు ఎనిమిది రోజుల్లో తాజ్ మహల్, ఖజురాహో దేవాలయాలు, రణతంబోర్, వారణాసిలోని స్నాన ఘాట్‌లతో సహా దేశంలోని అనేక ముఖ్యమైన ప్రదేశాలకు మిమ్మల్ని తీసుకెళుతుంది. ప్రస్తుతం ఈ రైలు దేశంలోని నాలుగు వేర్వేరు మార్గాల్లో నడుస్తుంది. మీకు నచ్చిన మార్గాన్ని మీరు ఎంచుకోవచ్చు. ఈ రైలును నిర్వహిస్తుంది.సహజంగానే, రాజులు, మహారాజుల వంటి సౌకర్యాలు కల్పిస్తే అద్దె కూడా ఎక్కువగా ఉంటుంది. రైలు రూట్, క్యాబిన్ తరగతిపై ఛార్జీ ఆధారపడి ఉంటుంది. ఢిల్లీ-ఆగ్రా-రణతంబోర్-జైపూర్ ఢిల్లీ మార్గంలో మహారాజా ఎక్స్‌ప్రెస్‌కు అత్యంత చౌకైన టికెట్ డబుల్ ఆక్యుపెన్సీ డీలక్స్ క్యాబిన్, దీనికి మీరు రూ. 4,13,210 చెల్లించాలి. ఇది కాకుండా, జూనియర్ సూట్ కోసం రూ. 4,39,400, సూట్ కోసం రూ. 6,74,310, ప్రెసిడెన్షియల్ సూట్ కోసం రూ. 11,44,980 చెల్లించాలి.అదేవిధంగా, ఢిల్లీ-జైపూర్-రణతంబోర్-ఫతేపూర్ సిక్రీ-ఆగ్రా-ఖజురహో-వారణాసి-ఢిల్లీ మార్గంలో, డీలక్స్ క్యాబిన్ ఛార్జీ రూ. 6,54,880, జూనియర్ సూట్ ఛార్జీ రూ. 8,39,930, సూట్ ఛార్జీ రూ. 12,24,410, ప్రెసిడెన్షియల్ సూట్ ఛార్జీ రూ. 21,03,210 వరకు ఉంది. వివిధ మార్గాల్లో ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. ఈ రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి, మీరు మహారాజా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

## పోస్టల్ వినియోగదారులకు బిగ్ షాక్.. 50 ఏళ్ల నాటి సర్వీస్‌కు స్వస్తి

భారత తపాలా శాఖ తన 50 ఏళ్లకు పైగా ప్రతిష్టాత్మక సేవను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని భారత తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ప్రైవేట్ కొరియర్ కంపెనీల ప్రజాదరణ విపరీతంగా పెరుగుతున్నందున..భారత తపాలా శాఖ తన 50 ఏళ్లకు పైగా ప్రతిష్టాత్మక సేవను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుండి భారత తపాలా శాఖ రిజిస్టర్డ్ పోస్ట్‌ను పూర్తిగా మూసివేసి, స్పీడ్ పోస్ట్ సర్వీస్‌లో విలీనం చేస్తుంది. డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని తపాలా శాఖ తీసుకున్న ఈ నిర్ణయం చాలా అవసరం. అయితే, రిజిస్టర్డ్ మార్గాల ద్వారా మెయిల్ పంపే లక్షలాది మంది పౌరులకు, ఇది కేవలం ఒక సేవ ముగింపు మాత్రమే కాదు.. ఒక శకం ముగింపు. ఎందుకంటే వృద్ధులకు ఈ సేవతో తీపి, చేదు జ్ఞాపకాలు ముడిపి ఉన్నాయి.ఈ సేవ లక్షలాది మంది ప్రజల జీవితాల్లో అంతర్భాగం. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పోస్ట్‌మ్యాన్ ఉద్యోగ ఆఫర్లు, లీగల్ నోటీసులు, ప్రభుత్వ నోటిఫికేషన్లు లేదా ఏదైనా అభినందన లేఖను వారి ఇళ్లకు అందించేవాడు. ఇది కొన్నిసార్లు ప్రజలకు ఆనందాన్ని, కొన్నిసార్లు దుఃఖాన్ని తెచ్చిపెట్టింది. ప్రైవేట్ కొరియర్ యాప్‌లు, ప్రస్తుతం నడుస్తున్న ట్రాకింగ్ సేవలను ఉపయోగించే నేటి తరానికి ఈ మార్పు చిన్నవిషయంగా అనిపించవచ్చు. కానీ మన తల్లిదండ్రుల తరం ప్రజలు ఈ సేవతో భావోద్వేగపరంగా అనుబంధించి ఉంది.

భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ రిజిస్టర్డ్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్ సర్వీస్‌తో విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ ఏకీకరణ వెనుక ప్రధాన కారణాలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మెరుగైన ట్రాకింగ్ సౌకర్యాలు, కస్టమర్ సౌలభ్యం అని ప్రభుత్వం చెబుతోంది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఈ నిర్ణయం తర్వాత ఇప్పుడు సామాన్యుల జేబు కూడా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఒకవైపు రిజిస్టర్డ్ సర్వీస్ నమ్మదగినది. అలాగే చౌకగా ఉండేది. ఇప్పుడు దానిని ఖరీదైన స్పీడ్ పోస్ట్ సర్వీస్‌గా మార్చారు.

ఎప్పటి నుంచి అమలు:

ఈ ప్రతిపాదనను సెప్టెంబర్ 1 నుండి అధికారికంగా అమలు చేయాలని పోస్టల్ శాఖ కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ సూచనలు ఇచ్చారు. అన్ని ప్రభుత్వ విభాగాలు, కోర్టులు, సంస్థలకు సెప్టెంబర్ ముందు దీని గురించి తెలియజేస్తుంది. రిజిస్టర్డ్ పోస్ట్ అన్ని మార్గదర్శకాలను జూలై 31 నాటికి సవరించాలి. ఇందులో మానవ ఆపరేషన్ ప్రక్రియ, శిక్షణా సామగ్రి, సాంకేతిక పత్రాలు మొదలైనవి ఉన్నాయి. రిజిస్టర్డ్ పోస్ట్ లేదా రసీదు ద్యూతో రిజిస్టర్డ్ పోస్ట్ వంటి పదాలు ఇప్పుడు స్పీడ్ పోస్ట్‌గా మారనున్నాయి.

ఈ సేవ ఎప్పుడు ప్రారంభమైంది?

పోస్టల్ శాఖ ఈ రిజిస్టర్డ్ సేవ బ్రిటిష్ కాలం నాటిది. ఆ సమయంలో ఈ రిజిస్టర్డ్ పోస్టుల ద్వారా వచ్చే పోస్టులను కోర్టులలో సాక్ష్యంగా సమర్పించవచ్చు. ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు, కోర్టులు, విద్యా సంస్థలు ఈ రిజిస్టర్డ్ పోస్టల్ వ్యవస్థను పూర్తిగా ఉపయోగించుకున్నాయి. ఆ సమయంలో కూడా ఈ సేవ పత్రాల భద్రత, సకాలంలో డెలివరీ, చట్టపరమైన ఆధారాలకు ప్రసిద్ధి చెందింది. ఈ సేవ నమ్మకానికి చిహ్నం.

డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని భారత తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ప్రైవేట్ కొరియర్ కంపెనీల ప్రజాదరణ విపరీతంగా పెరుగుతున్నందున ఇ-కామర్స్ రాక వినియోగదారుల అవగాహనలను మార్చివేసింది. దీని దృష్ట్యా, రిజిస్టర్డ్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్‌తో విలీనం చేయాలని భావించింది. అయితే రిజిస్టర్డ్ మార్గాల ద్వారా పోస్ట్ పంపే లక్షలాది మంది పౌరులకు ఇది కేవలం ఒక సేవ ముగింపు మాత్రమే కాదు, ఒక శకం ముగింపు కూడా.

## కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన: చీపురుపల్లి రామారావు





కే కోటపాడు మండలం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4:అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన చీపురుపల్లి రామారావు. సందర్భంగా.ఈరోజు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారానికి. కే కోటపాడు మండలం టిడిపి అధ్యక్షులు. రొంగాలి మహేష్, కే కోటపాడు మండలం సర్పంచులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## లక్కవరం స్కూల్ విద్యార్థులు కు ఎన్.ఏం.ఏం.ఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ వితరణ



అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4:అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్కవరం గ్రామం లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న విధ్యార్ధినీ, విద్యార్థులు కు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో (ఎన్.ఏం.ఏం.ఎస్) స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జి హెచ్ఎం పద్మజ అధ్యక్షత వహించారు. ట్రస్ట్ సభ్యులు జూరెడ్డి దివాకర్,ఇంఛార్జి హెచ్ఎం పద్మజ,ఇతర ఉపాధ్యాయులు చేతులు మీదుగా విద్యార్థినీ విద్యార్థులు కు ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం ఉపాధ్యాయ సిబ్బంది కలిసి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఈర్లి రవి కుమార్, టీ. సాయి హేమంత్, ఎంవీ స్వామి మాస్టార్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం

### రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేల సమక్షంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం.

గిద్దలూరు ఆగస్టు 04 (లక్ష్యం న్యూస్)గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి అధ్యక్షతన నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని విధంగా వేలాదిమంది కూటమి శ్రేణుల కేరింతలతో, కన్నుల పండుగగా నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు, రాష్ట్ర సంఘీక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి గారు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్.ఎమ్ కొండయ్య, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు, దర్శి టీడీపీ నాయకులు కడియాల లలిత్ సాగర్, రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ గార్లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. మొదటగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. రాష్ట్ర గేయంతో సభను ప్రారంభించారు.

గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బైలడుగు బాలయ్య యాదవ్, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పూనూరు భూపాల్ రెడ్డి గార్లు, మరియు వైస్ చైర్మన్లు, డైరెక్టర్లతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు...

అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిని ఓర్చుకోలేక వైసిపి నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ కార్యక్రమాలు చేసుకుంటూ తిరుగుతున్నారని, పశ్చిమ ప్రకాశం ప్రాంతానికిమాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తే ఈ ప్రాంత రెడ్లు ఇంకా జగన్ జపం చేయటం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. కులం ఒక పూటకూడా అన్నం పెట్టదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అశోక్ రెడ్డి అని అన్నారు. మార్కాపురం జిల్లాగా సాధిస్తామని పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ నాసిరకం మద్యాన్ని విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో వైసిపి చలగాటం ఆడుకున్నదని, మద్యం కుంభకోణంతో కట్టలు కట్టలుగా డబ్బులు దొరుకుతున్నాయని అన్నారు. మద్యం కుంభకోణంలో సూత్రదారులు, పాత్రదారులు చట్టం నుండి తప్పించుకోలేరన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపించేందుకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్లకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలియచేశారు.. సభ అనంతరం రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెట్ యార్డ్ చైర్మన్లకు వేద పండితుల ఆశీర్వచనాలు, ముస్లిం మత పెద్దలు, ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ ఇన్చార్జ్ లు, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ఎన్డీయే కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషధం..

# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్. అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.

అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి

అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.

అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.

అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.

అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.

అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.

అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.

అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..

ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.

బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.

ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.

హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది. పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.



కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.

గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

నిద్రలేమి సమస్యకు.. మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది. అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.

కీళ్ల నొప్పుల సమస్యకు.. మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.

రోగనిరోధక శక్తి పెంచేందుకు.. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.

## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?

## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు. అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.

**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.

**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.

**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృడమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హోల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.

**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.

ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.

**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.

**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.



# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..



ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.

**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:** నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే.. మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**మెదడు ఆరోగ్యం:** టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.

**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:** అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా: డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.

**మూడ్ ని మార్చుతుంది:** ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.

**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 05 ఆగస్టు 2025

# జీవితంలో అన్నీ ఉండాలి







### విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

### విజ్ఞాన్స్ లారాలో బీటెక్ ఫస్టియర్ తరగతులు ప్రారంభం

**చేబ్రోలు ఆగస్టు 4 (లక్ష్యం న్యూస్ )::**విద్యార్థుల జీవితాల్లో ( సంతోషం, బాధ, కష్టాలు, నష్టాలు, ఒడిదొడుకులు) అన్నీ ఉండాలని... అప్పుడే వారు ఉన్నతంగా ఎదుగుతారని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఈఏపీసెట్ కౌన్సిలింగ్‌లో మా కళాశాలను ఎంచుకుని విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని పేర్కొన్నారు. విద్యార్థులకు నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల (1.ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, 2.ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, 3.కౌన్సిలింగ్ సిస్టమ్, 4.సీఆర్‌టీ తరగతులు, 5.బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేసారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి కళాశాలలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్‌ను నిర్వహిస్తామని తెలియజేసారు. ఇప్పటివరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే ప్రిపేర్ అయ్యింటారని, ఇప్పటినుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థులలో 75 శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు.కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి మాట్లాడుతూ తమ కళాశాలలో కౌన్సిలింగ్ సిస్టంద్వారా ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడిని నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతామన్నారు. తమ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వలన నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం నుంచి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ మరియు విద్యార్థులను గ్లోబల్ కోడింగ్ ప్లాట్‌ఫామ్‌లు అయినటువంటి లీట్ కోడ్, కోడ్చెఫ్, హ్యాకర్ రాంక్‌లలో ప్రాక్టీస్ చేయించడము వలన విద్యార్థులు మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండు వారాల పాటు ప్రత్యేకంగా నిర్వహించే ఇండక్షన్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ప్రతి వ్యక్తికి ఉండాలి

**- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు .**



విశాఖపట్నం, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4: ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ప్రతి వ్యక్తి వద్ద ఉండాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం వద్ద విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు ఏర్పాటుచేసిన ఎన్ సి డి – స్క్రీనింగ్ పరీక్షల తోపాటు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ పై జీవీఎంసీ ఉద్యోగుల తో పాటు ,ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుదారుల అవగాహన కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నగర మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ను ప్రతి వ్యక్తి కలిగి ఉండాలని నగర మేయర్ పేర్కొన్నారు. ఈ హెల్త్ ఐడి 14 నెంబర్లు కలిగి ఉంటుందని, ఇందులో వ్యక్తి యొక్క ఆరోగ్య పరీక్షలు, మందులు మొదలైనవి నిక్షిప్తమై ఉంటాయని తద్వారా ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ఏ హాస్పిటల్ కి వెళ్లిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు చూపిస్తే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుంటుంది అన్నారు. అలాగే జీవీఎంసీ సిబ్బందికి, జి ఆర్ ఎస్ కు వచ్చిన అందరికీ ఎన్ సి డి స్క్రీనింగ్ టెస్ట్ లైన బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంటు వ్యాధులు కాని వ్యాధులను తొందరగా గుర్తించుటకు వీలుంటుందని తెలిపారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, క్యాన్సర్, నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మొదలైనవి ప్రారంభ దశలోనే గుర్తించగలిగితే ఆ వ్యక్తికి మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమం మన జీవీఎంసీలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఇలాగే ప్రతి వార్డులో కూడా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి నగరంలోని ప్రతి పౌరుడికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందేలా చూడాలని అధికారులను మేయర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డిపిఓ–ఎన్ హెచ్ యు ఎం.శశి భూషణ్, ఏఎన్ఎంలు, ఇతర ప్రజా ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామిని కలిసిన ఎంపీ శ్రీభరత్

**తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగులను మళ్ళీ పునర్నియామకం చేయాలి అని కోరిన ఎంపీ శ్రీభరత్**

**విశాఖ స్టీల్ ప్లాంట్ కు పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం చేయాలి అని విజ్ఞప్తి.**



విశాఖ లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 4::విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర ఉక్కు పరిశ్రమల మంత్రి శ్రీ హెచ్.డి. కుమారస్వామి ని కలిసి, విశాఖ స్టీల్ ప్లాంట్ (ఆర్.ఐ.ఎన్.ఎల్ )కు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను ఆయన ద్రుష్టి కి తీసుకువెళ్లారు..
ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కీలకంగా పనిచేసిన ఆర్ కార్డులు కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పునర్నియామకాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అలాగే, స్టీల్ ప్లాంట్ లో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు బదిలీ చేయాలని, తద్వారా విద్యార్థులకు స్థిరమైన విద్యా సదుపాయాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఇక ప్లాంట్ పరిధిలో నడుస్తున్న విమల విద్యాలయం సిబ్బందికి వాలంటరీ రిటైర్మెంట్ స్కీం (వి.ఆర్.ఎస్) అమలుచేయాలని, తద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ , సంస్థలో పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం అత్యవసరమని, దీనివల్ల ప్రమోషన్లు, ఉత్పత్తి సామర్థ్యం, ముడిసరకుల లభ్యత వంటి వ్యూహాత్మక అంశాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని మంత్రికి వివరించారు.ఎంపీ శ్రీభరత్ తీసుకెళ్లిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఉక్కు శాఖా మంత్రి పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి మంత్రిత్వ శాఖ తరఫున పూర్తి మద్దతుతో ముందుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 31 ఫిర్యాదులు స్వీకరణ

**సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ::తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాలు**



అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి ఆగస్టు 04: అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ 31 ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూ తగాదాలు 16, కుటుంబ కలహాలు 6, ఇతర విభాగాలకు చెందినవి 9గా గుర్తించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్పీ , "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి, వాస్తవంగా నిర్ధారించిన వెంటనే చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి" అని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 7 రోజులలోపుగా తగిన విచారణ పూర్తి చేసి, తక్షణ పరిష్కారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే చేపట్టిన చర్యల నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని స్పష్టం చేశారు.ప్రజలతో నేరుగా ముఖాముఖీగా చర్చిస్తూ, వారి సమస్యలను శ్రద్ధగా విన్న జిల్లా ఎస్పీ, "ప్రజలకు వేగంగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత" అని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపిస్తూ, న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి కట్టుబాటుతో పనిచేస్తున్నారని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్సై వెంకన్న, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 30 లక్షల తో నవులూరులో నిర్మించిన హిందూ స్మశాన వాటిక ప్రారంభం..

**ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో**

**గైరుబోయిన సాంబశివరావు కుమారులు వాసు,వేణుబాబు సొంత నిధులతో నిర్మించిన స్మశాన వాటిక గ్రామానికి అంకితం.**

గైరుబోయిన సాంబశివరావు



మంగళగిరి ఆగస్టు 04(లక్ష్యం న్యూస్)కుమారులు గైరు బోయిన వాసు, వేణుబాబు లు సొంత నిధులు 30 లక్షలతో నవులూరు గ్రామంలో నిర్మించిన హిందూ స్మశాన వాటికను సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమం లో పాల్గొన్న మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ గైరు బోయిన సాంబశివరావు పేరుతో ఆయన కుమారులు స్మశాన వాటిక లాగా కాకుండా పార్కు లాగా నిర్మించటం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు.మంత్రి నారా లోకేష్ త్వరలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. మంగళగిరిని మోడల్ మంగళగిరిగా అభివృద్ధి చేసేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని జవ్వాది తెలిపారు. టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందర రావు యాదవ్ మాట్లాడుతూ గైరబోయిన వాసు, వేణుబాబులు వారి తండ్రి సాంబశివరావు జ్ఞాపకార్థం హిందూ స్మశాన వాటికను నిర్మించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. గైరు బోయిన వాసు, గైరుబోయిన వేణుబాబులు సందర్భంగా మాట్లాడుతూ మా తండ్రి సాంబశివరావు కష్టపడి ఉన్నత స్థాయి చేరుకున్నారని, ఆయన పేరు గ్రామస్తులందరికి గుర్తు ఉండే విధంగా చేయాలని ఉద్దేశంతో ఈ స్మశాన వాటికను సుందరంగా నిర్మించాలని లక్ష్యంతో మా నిధులు 30 లక్షలు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ సహకారం 7.50 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం ఈ స్మశాన వాటిక తాళాలను గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ తోట పార్థసారథి, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పళ్ళబోతుల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, మర్రి ఏసుబాబు, నవులూరు గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, మల్లవరపు వెంకట్, కొల్లి వెంకటరావు, తోట శ్రీనుబాబు, తెల్ల మేకల నాగేశ్వరరావు, కొత్త శ్రీను, బత్తుల నాగరాజు, రుద్రు శీను, పొనం శ్రీను, రుద్ర వీర రాఘవులు,తోట గోపి, రుద్రు రాజేష్, నవులూరు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జి ఆర్ ఎస్ కు ఐదు అర్జీలు

**సమస్యల పరిష్కారం కొరకు పిజిఆర్ఎస్ కార్యక్రమం.. ఎమ్మార్వో**



పొన్నూరు ఆగస్టు 4 (లక్ష్యం న్యూస్) గుంటూరు జిల్లా పొన్నూరు తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఐదు ఫిర్యాదులు అందినట్లు ఎమ్మార్వో జియావుల్ హక్ మీడియాకు తెలిపారు. అందిన ఐదు ఫిర్యాదుల కు సంబంధించి రెవిన్యూ పరమైన సమస్యలతో నాలుగు అర్జీలు, సర్వేకు సంబంధించి ఒక అర్జీ అందినట్లు ఆయన వెల్లడించారు. అర్జీలపై సత్వరమే స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితోపాటు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు...